
పొదిలి: పంటల బీమా పరిహారం చెక్కులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే కేపీ


కంభం: వైఎస్సార్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే అన్నా


దర్శిలో వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న రవీంద్ర, ఇతర నేతలు


వై.పాలెం: వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న నాయకులు

వాడవాడలా వైఎస్సార్ జయంతి

గిద్దలూరు రూరల్: దివంగత నేత వైఎస్సార్ జయంతి వేడుకలు శనివారం స్థానిక ఎమ్మెల్యే అన్నా రాంబాబు ఆదేశాల మేరకు నగర పంచాయతీ చైర్మన్ పాముల వెంకట సుబ్బయ్య పట్టణంలోని పార్టీ కార్యాలయం ఆవరణలో ఘనంగా నిర్వహించారు. అనంతరం రాచర్ల గేటు సెంటర్‌లో వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఎంపీపీ కడప లక్ష్మి ఆధ్వర్యంలో వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. పట్టణంలోని ఏరియా వైద్యశాల రోగులకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేశారు. జెడ్పీటీసీ బుడతా మధుసూదన్‌రావు, మార్కెట్ యార్డు మాజీ చైర్మన్ కోటా నరసింహులు, వైస్ చైర్మన్ ఆర్‌డీ రామకృష్ణ, నగర పంచాయతీ సచివాలయం కన్వీనర్ ఈశ్వర్‌నాయుడు, మండల కన్వీనర్ ఓబులరావు పాల్గొన్నారు.

యువకులు బలంగా ఉండాలి

గిద్దలూరు రూరల్: యువకులు శారీరకంగా బలంగా ఉండాలని వైఎస్సార్ సీపీ నాయకులు పిడతల ప్రవీణ్‌కుమార్‌రెడ్డి అన్నారు. వైఎస్సార్ జయంతి సందర్భంగా నగర పంచాయతీ పరిధిలో కొత్తపల్లె గ్రామం వద్ద 2 కేరస్ కార్యక్రమంలో భాగంగా యువకులకు పరుగు పందెం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు అక్కడి నుంచి పాదయాత్ర నిర్వహించి రాచర్ల గేటు సెంటర్‌లోని వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ప్రవీణ్ లాడ్జి వద్ద భారీ కేక్ కట్ చేసి అభిమానులకు పంపిణీ చేశారు. విజేతలకు బహుమతులు అందజేశారు. వైఎస్సార్ సీపీ నాయకులు రమణారెడ్డి, రవీంద్రారెడ్డి పాల్గొన్నారు.

కొనకనమిట్ల: మహానేత వైఎస్ రాజశేఖరరెడ్డి పేదల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచారని వైఎస్సార్ సీపీ సీనియర్ నాయకుడు, మాజీ ఎమ్మెల్యే ఉడుముల శ్రీనివాసులరెడ్డి కొనియాడారు. మహానేత దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి జయంతి శనివారం మండల కేంద్రం కొనకనమిట్లలో ఘనంగా నిర్వహించారు. బస్టాండ్ సెంటర్లోని మహానేత విగ్రహానికి పూలమాలలు వేసి కేక్ కట్ చేశారు. రైతు సంక్షేమమే దేశ సౌభాగ్యం అని నమ్మిన నేత మన మధ్య లేకపోవడం విచారకరమన్నారు. ఎంపీపీ మోరబోయిన మురళీకృష్ణ యాదవ్, జెడ్పీటీసీ అక్కిదాసరి ఏడుకొండలు, మాజీ ఎంపీపీ ఉడుముల రామనారాయణరెడ్డి, గ్రామ పార్టీ కన్వీనర్ యక్కంటి తిరుపతిరెడ్డి, మాజీ సర్పంచ్ పి.కొండారెడ్డి, ఎంపీటీసీ కల్లం సుబ్బమ్మ దిబ్బారెడ్డి, మండల సచివాలయ కన్వీనర్ సూరవరపు పెదవెంకటరెడ్డి పాల్గొన్నారు. చినారికట్లలో పార్టీ అధ్యక్షుడు కంది వెంకటరెడ్డి, బాలకృష్ణారెడ్డి, మర్రిపాలెంలో సర్పంచ్ బోయిన వెంకటేశ్వర్లు యాదవ్, కల్లం గురవారెడ్డి, సింగారెడ్డి సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో వైఎస్సార్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు.

వికలాంగుల మధ్య..

మహానేత వైఎస్సార్ జయంతి వేడుకలు పురస్కరించుకొని మండల వైఎస్సార్ సీపీ దివ్యాంగుల విభాగం అధ్యక్షుడు నుసుం బాలచంద్రుడు ఆధ్వర్యంలో శనివారం వికలాంగ విద్యార్థుల మధ్య జయంతి వేడుకలు నిర్వహించారు. తొలుత ఆశ్రమంలో వికలాంగులకు అల్పాహారం అందించి వారి చేత కేక్ కట్ చేయించి వారికి స్వీట్లు పంపిణీ చేశారు.

బేస్తవారిపేట: మండలంలోని పలు గ్రామాల్లో వైఎస్సార్ జయంతి వేడుకలు శనివారం వైఎస్సార్ సీపీ నాయకులు ఘనంగా నిర్వహించారు. మండలంలోని పూసలపాడులో వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ బొల్లా బాలిరెడ్డి, ఎంపీడీఓ కార్యాలయం ఆవరణలో ఎంపీపీ వేగినాటి ఓసూరారెడ్డి ఆధ్వర్యంలో, పిటికాయగుళ్ల, పీవీ పురం, బేస్తవారిపేట ఆర్‌బీకేలో, జంక్షన్‌లో వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలతో నివాళులర్పించి కేక్ కట్ చేశారు. రైతు బాంధవుడైన వైఎస్సార్ జయంతిని రైతు దినోత్సవంగా జరుపుకోవడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. మాజీ ఎంపీపీ పి.వెంకటరాజు, మండల ఉపాధ్యక్షుడు డి.ఖాజామియా, వైఎస్సార్ సీపీ పట్టణ కన్వీనర్ కొండా రఘునాథరెడ్డి, సర్పంచ్ తంగ్రి బుద్దుల ప్రేమానంద్, సర్పంచ్ మొగుళ్లూరి వెంకటేశ్వర్లు, ఎంపీటీసీ భర్త దగ్గుబాటి బాలరంగయ్య, సొసైటీ బ్యాంక్ అధ్యక్షులు బారెడ్డి వెంకటేశ్వరరెడ్డి పాల్గొన్నారు.

పొదిలి రూరల్: రైతుల సంక్షేమమే ప్రభుత్వం ధ్యేయమని మార్కాపురం ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డి అన్నారు. రైతు దినోత్సవం సందర్భంగా శనివారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో జరిగిన వైఎస్సార్ ఉచిత పంటల బీమా పరిహారం పంపిణీ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. తొలుత వైఎస్సార్ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ దివంగత ముఖ్యమంత్రి, రైతు బాంధవుడు వైఎస్ రాజశేఖర్‌రెడ్డి జయంతి రోజు రైతు దినోత్సవం జరుపుకోవడం సంతోషం అన్నారు. వైఎస్సార్ ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన మొట్ట మొదటి రోజే రైతులకు ఉచిత విద్యుత్ ఇస్తున్నట్లు ఫైల్‌పై సంతకం చేసిన రైతుబాంధవుడు వైఎస్సార్ అన్నారు. అనంతరం కేక్ కట్ చేసి రైతులకు పంపిణీ చేశారు. ఆ తర్వాత ఉప్పలపాడు ఎస్సీ కాలనీకి చెందిన 58 మంది మహిళలకు 4.61 ఎకరాలకు పొజిషన్ సర్టిఫికెట్లు అందజేశారు. రైతులకు అల్పాహారం పంపిణీ చేశారు. వైఎస్సార్ సీపీ రాష్ట్ర కార్యదర్శులు సానికొమ్ము శ్రీనివాసరెడ్డి, కేవీ రమణారెడ్డి, మర్రిపూడి ఎంపీపీ వాకా వెంకటరెడ్డి, మండల, పట్టణ అధ్యక్షులు డి. శ్రీనివాసరెడ్డి, నూర్జహాన్ బేగం, జేసీఎస్ కన్వీనర్లు గొలమారి చెన్నారెడ్డి, పేరం సుభాష్‌చంద్ర బోస్‌రెడ్డి, ఏఎంసీ మాజీ చైర్మన్ జి.రమణారెడ్డి, వ్యవసాయ సలహా మండలి సభ్యులు కె. సుబ్బారావు, మాదాలవారిపాలెం సొసైటీ అధ్యక్షుడు కొత్తపులి బ్రహ్మారెడ్డి, పులిగొర్ల శ్రీనివాసరావు పాల్గొన్నారు.

రాచర్ల: దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేశారని ఎంపీపీ షేక్ ఖాశింబీ అన్నారు. వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు యేలం మురళీకృష్ణ ఆధ్వర్యంలో శనివారం దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి జయంతి కార్యక్రమం నిర్వహించారు. స్థానిక బస్టాండ్‌లోని వైఎస్సార్, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి స్వీట్లు పంచారు. మండల జేసీఎస్ కన్వీనర్ బెల్లం నాగిరెడ్డి, మండల కో ఆప్షన్ సభ్యుడు షేక్ డాక్టర్ ఖాదర్‌బాషా, రామాపురం సొసైటీ అధ్యక్షుడు మదిరె శ్రీరంగారెడ్డి, పగడాల శ్రీరంగం పాల్గొన్నారు.

కొమరోలు: దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి చూపిన బాటలో రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నడుస్తున్నారని గిద్దలూరు నియోజకవర్గ వైఎస్సార్ సీపీ నాయకుడు కామూరి రమణారెడ్డి అన్నారు. స్థానిక వైఎస్సార్ సీపీ కార్యాలయంలో శనివారం దివంగత ముఖ్యమంత్రి రాజశేఖర్‌రెడ్డి జయంతిని ఘనంగా నిర్వహించారు. వైఎస్సార్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. భారీ కేక్ ఏర్పాటు చేసి అభిమానుల సమక్షంలో కట్ చేసి పంచిపెట్టారు. ఎంపీపీ కామూరి అమూల్య, ఎంపీటీసీ కామూరి శ్రీనివాసులరెడ్డి, సీహెచ్ వెంకటేశ్వర్‌రెడ్డి, వాసుదేవరెడ్డి, వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ మోహన్‌రెడ్డి, నాయకులు రామనారాయణరెడ్డి, బండి సుబ్బయ్య, గర్రె శేషు పాల్గొన్నారు.

పుల్లలచెరువు: స్థానిక బస్‌స్టాండ్ సెంటర్‌లో వైఎస్సార్ విగ్రహం వద్ద ఉన్న మహానేత వైఎస్ రాజశేఖరరెడ్డి జయంతి కార్యక్రమంలో భాగంగా ఏఎంసీ చైర్మన్ ఉడుముల శ్రీనివాసరెడ్డి, మండల పార్టీ కన్వీనర్ ఉడుముల శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. తొలుత మహానేత విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఎంపీపీ లాజర్, జెడ్పీటీసీ వాగ్యానాయక్, ఎంపీటీసీ రాములు, మండల ఉపాధ్యక్షుడు రమణారెడ్డి, వెంకటయ్య, పీఏసీఎస్ చైర్మన్ గాలిరెడ్డి, డైరెక్టర్ జానకీరాము, సర్పంచ్‌లు కోటిరెడ్డి, సత్యనారాయణరెడ్డి, మండల సచివాలయ కన్వీనర్ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

పెద్దదోర్నాల: నిరుపేదల అభివృద్ధి కోసం నిరంతరం పాటుపడిన దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి నిరుపేదల హృదయాల్లో చెరగని స్థానాన్ని ఏర్పరచుకున్నారని మండల పార్టీ అధ్యక్షుడు గంటా వెంకటరమణారెడ్డి పేర్కొన్నారు. వైఎస్సార్ జయంతిని పురస్కరించుకుని శనివారం మండల కేంద్రంలో జరిగిన జయంతి వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. నటరాజ్ సెంటర్‌లోని వైఎస్సార్ కాంస్య విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ప్రభుత్వ వైద్యశాలలో రోగులకు బ్రెడ్‌లు పంపిణీ చేశారు. నల్లగుంట్ల, చిన్నదోర్నాలలో జరిగిన ఈ కార్యక్రమాలలో ఎంపీపీ గుమ్మా పద్మజ, సర్పంచ్ బిత్తూరి హారిక, దూదేకుల కార్పొరేషన్ డైరెక్టర్ దూదేకుల ఖాశింపీరా, మండల పరిషత్ ఉపాధ్యక్షుడు దర్శనం నాగయ్య, కో ఆప్షన్ సభ్యులు మహబూబ్‌ఖాన్, మండల నాయకులు లాలూనాయక్, గుమ్మా యల్లేష్, చంద్రకాంత్ నాయక్, అల్లు రాంభూపాల్‌రెడ్డి, జోగి వెంకటనారాయణ, యక్కంటి లింగారెడ్డి, జంకె సుబ్బారెడ్డి, మొద్దు తిరుపతిరావు, సచివాలయాల కన్వీనర్ జి.రమణారెడ్డి, దూదేకుల రసూల్, శీతారామయ్య, బొగ్గరపు రమేష్, రమణయ్య, యక్కంటి మల్లారెడ్డి, దూదేకుల దర్గయ్య పాల్గొన్నారు.

యర్రగొండపాలెం: దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి రైతు పక్షపాతని, రాష్ట్రంలో అనేక ప్రాజెక్టులకు శ్రీకారం చుట్టి వ్యవసాయాభివృద్ధికి పాటుపడ్డారని ఎంపీపీ దొంతా కిరణ్‌గౌడ్ అన్నారు. శనివారం వైఎస్సార్ జయంతిని ఘనంగా జరుపుకున్నారు. తొలుత బస్టాండ్ సెంటర్‌లోని వైఎస్సార్ విగ్రహానికి వైఎస్సార్ సీపీ నాయకులు పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం స్థానిక రాజీవ్ అతిథి గృహంలో కేక్ కట్ చేసి పంపిణీ చేశారు. ఏఎంసీ మాజీ చైర్మన్ ఒంగోలు మూర్తిరెడ్డి, జెడ్పీటీసీ చేదూరి విజయభాస్కర్, పార్టీ మండల అధ్యక్షుడు కె.ఓబులరెడ్డి, జిల్లా పరిషత్ కో ఆప్షన్ సభ్యుడు సయ్యద్ షాబీర్‌బాషా, మండల సభ్యుడు ఎస్.విజయకుమార్, సచివాలయాల మండల కన్వీనర్ సయ్యద్ జబీవుల్లా, పబ్బిశెట్టి శ్రీనివాసులు, సర్పంచ్ అరుణాబాయి, శ్రీశైలం దేవస్థానం అభివృద్ధి కమిటీ మాజీ డైరెక్టర్ ఐవీ సుబ్బారావు, వివిధ విభాగాల నాయకులు ఎన్.వెంకటరెడ్డి, రాములు నాయక్, వై.వెంకటేశ్వరరెడ్డి, రామారావు, బి.బాలచెన్నయ్య, ఎం.సుబ్బారావు పాల్గొన్నారు.

పెద్దారవీడు: మండలంలోని 19 పంచాయతీల్లో దివంగతనేత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి జయంతి సందర్భంగా శనివారం ఆయన విగ్రహం, చిత్రపటానికి వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు పూలమాల వేసి నివాళులర్పించిన అనంతరం కేక్ కట్ చేశారు. గుండంచర్లలో నూతనంగా ఏర్పాటు చేసే వైఎస్సార్ సీపీ జెండాను పార్టీ మండల కన్వీనర్ పోలిరెడ్డి కృష్ణారెడ్డి, ఎంపీపీ బెజవాడ పెద్దగురవయ్యలు ఆవిష్కరించారు. ఎంపీటీసీ దుదెకుల పకీరయ్య, సర్పంచ్‌లు కొర్ర భూలక్ష్మి, గుడ్డెపోగు రమేష్, దుగ్గెం చెన్నమ్మ, మండల సచివాలయ కన్వీనర్ ఏర్వ వెంకటేశ్వరరెడ్డి, ఏఎంసీ వైస్ చైర్మన్ దుదెకుల కాశయ్య, మాజీ సర్పంచ్ మోటకట్ల అక్కిరెడ్డి, నాయకులు అల్లు వెంకటేశ్వరరెడ్డి, కాసు వెంకటరెడ్డి, రేలా రమణారెడ్డి, ఇండ్లా పుల్లారెడ్డి, వజ్రాల ఆదిరెడ్డి, వల్లెల ఈశ్వరరెడ్డి, గాలి రమణారెడ్డి, ఒద్దుల లక్ష్మిరెడ్డి, సొంటి నాగార్జునరెడ్డి, ఎం.కృష్ణారెడ్డి పాల్గొన్నారు.

త్రిపురాంతకం: దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి జయంతిని త్రిపురాంతకంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఎంపీపీ కోట్ల సుబ్బారెడ్డి మాట్లాడారు. పార్టీ కన్వీనర్ ఎస్.పోలిరెడ్డి, గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఆర్.సుశీల వెంకట పిచ్చయ్య, సొసైటీ అధ్యక్షుడు దగ్గుల గోపాల్‌రెడ్డి, కో కన్వీనర్ యల్లారెడ్డి, యూత్ నాయకుడు శేఖరరెడ్డి, పార్టీ నాయకులు నక్కా చిన్న త్రిపురారెడ్డి, మల్లికార్జున్, కోట సుబ్బారెడ్డి, ప్రసాద్ పాల్గొన్నారు. ఎంపీపీ కోట్ల సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో మండల పరిషత్ కార్యాలయం వద్ద జయంతి నిర్వహించారు. వైఎస్సార్ విగ్రహాల వద్ద మాజీ ఎంపీపీ ఆళ్ల ఆంజనేయరెడ్డి జయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. సర్పంచ్ పి.వెంకట లక్ష్మి, వైస్ సర్పంచ్ ఆళ్ల కృష్ణారెడ్డి, ఎంపీటీసీ సుబ్బారావు, శ్రీను, మోహన్‌దాస్, సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు. అనంతరం కేక్ కట్ చేసి మిఠాయిలు పంపిణీ చేశారు. వైద్యశాలలో రోగులకు పండ్లు, రొట్టెలు, పాలు పంపిణీ చేశారు.

మార్కాపురం: ప్రజల హృదయాల్లో దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి చిరస్థాయిగా నిలిచిపోయారని ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డి అన్నారు. దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి జయంతిని శనివారం నియోజకవర్గంలోని మార్కాపురం పట్టణ, రూరల్, తర్లుపాడు, కొనకనమిట్ల, పొదిలి మండలాల్లో ఘనంగా నిర్వహించారు. వైఎస్సార్ విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. పట్టణంలోని పాత బస్టాండ్, తూర్పువీధిలోని వైఎస్సార్ విగ్రహానికి ఎమ్మెల్యే నాగార్జునరెడ్డి, మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్‌లు చిర్లంచర్ల బాలమురళీకృష్ణ, షేక్ ఇస్మాయిల్, అంజమ్మ శ్రీనివాసులు, ఏఎంసీ చైర్మన్ జి.శ్రీనివాసరెడ్డి, కౌన్సిలర్లు డాక్టర్ చెప్పల్లి కనకదుర్గ, బుశెట్టి, సిరాజ్, దూదేకుల ప్రసాద్, కె.నగేష్, హర్షిత బాబీ, కొత్త కృష్ణ, కరీంబాషా, ఉస్మాన్, బొగ్గరపు శేషయ్య, ముత్తారెడ్డి వెంకటరెడ్డి, గుంటక చెన్నారెడ్డి, కురాటి చెన్నకేశవులు, బుదాల సతీష్, వై.రంగయ్య, కె.శివారెడ్డి, రోజలిడియా, రంగలక్ష్మి పూలమాలలు వేశారు. తూర్పువీధిలో జయంతి కార్యక్రమంలో మార్కెట్ యార్డు చైర్మన్ గుంటక పాపిరెడ్డి, నూనె శివారెడ్డి పాల్గొన్నారు. దరిమడుగులో మాజీ జెడ్పీటీసీ జె.రంగారెడ్డి ఆధ్వర్యంలో వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాలలు వేశారు. వేములకోటలో పార్టీ నాయకులు వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేశారు.

వీహెచ్ఆర్ కళాశాలలో..

ఏపీ పొల్యూషన్ బోర్డు సభ్యులు, వైఎస్సార్ సీపీ రాష్ట్ర కార్యదర్శి వెన్నా హనుమారెడ్డి, తర్లుపాడు జెడ్పీటీసీ వెన్నా ఇందిర, పార్టీ నాయకులు ఇందిరా ఇంజనీరింగ్ కాలేజీలో వైఎస్సార్ జయంతి నిర్వహించారు. వైఎస్సార్ చిత్రపటానికి పూలమాలలు వేశారు. దివ్యాంగుల పాఠశాలలో అన్నదానం చేశారు.

కంభం: వైఎస్సార్ జయంతిని శనివారం కంభంలో ఘనంగా నిర్వహించారు. గిద్దలూరు ఎమ్మెల్యే అన్నా వెంకట రాంబాబు స్థానిక కందులాపురం కూడలిలో, జంగంగుంట్ల గ్రామంలో వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి కార్యకర్తలు, అభిమానులకు పంచారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ వైఎస్సార్ ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలు కొనసాగిస్తూ ఆయన తనయుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సంక్షేమ పాలన అందిస్తున్నారన్నారు. ప్రజల గుండెల్లో వైఎస్సార్ చిరస్థాయిలో నిలిచిపోయారన్నారు. ఎంపీపీ చేగిరెడ్డి తులశమ్మ, జెడ్పీటీసీ సభ్యురాలు కొత్తపల్లి జ్యోతి, సర్పంచ్‌లు పల్నాటి బోడయ్య, బత్తుల తిరుపాలమ్మ (రజని), మహబూబ్‌పీరా, మండల కన్వీనర్ గొంగటి చెన్నారెడ్డి, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ నెమలిదిన్నె చెన్నారెడ్డి, జెడ్పీటీసీ మాజీ సభ్యుడు సయ్యద్ జాకీర్ హుస్సేన్, సబ్బసాని సాంబశివారెడ్డి, సరాశ ఈశ్వరరెడ్డి, జేసీఎస్ కన్వీనర్ డిష్ మున్నా, కొత్తపల్లి శ్రీను, ఫజుల్లా రహమాన్, రఫీ, ఆనంద్, వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

తర్లుపాడు: మండలంలో వైఎస్సార్ జయంతిని ఘనంగా నిర్వహించారు. స్థానిక బస్టాండ్ సెంటరులోని వైఎస్సార్ విగ్రహానికి ఎంపీపీ భూలక్ష్మి రామసుబ్బారెడ్డి ఆధ్వర్యంలో పూల మాలలు వేసి ఘన నివాళులర్పించారు. కో ఆప్షన్ సభ్యుడు అక్బర్ అలీ, మీర్జపేట సర్పంచ్ కాశయ్యలు వైఎస్సార్ పాలనను గుర్తుచేశారు. అనంతరం కేక్‌ను కట్ చేసి స్వీట్లు పంచారు. శ్రీ వేణుగోపాలస్వామి దేవాలయంలో డాక్టర్ వైఎస్సార్, ముఖ్యమంత్రి జగన్ కుటుంబ సభ్యులపై ప్రత్యేక పూజలు చేశారు. సర్పంచ్ పి.వరాలు, వైస్ సర్పంచ్ సత్యనారాయణరెడ్డి, ఎంపీటీసీ అంకమ్మ, కేతగుడిపి సర్పంచ్ పెద్ద మస్తాన్, గొల్లపల్లి సర్పంచ్ రామిరెడ్డి, ఎంపీటీసీ పార్వతి రమేష్‌రెడ్డి, పార్టీ నాయకులు కె.రామకృష్ణారెడ్డి, భాస్కర్‌రెడ్డి, శేషయ్య, మునలయ్య, బ్రహ్మయ్య, ఎబినేజర్ పాల్గొన్నారు. కలుజువ్వలపాడులో గ్రామ పార్టీ అధ్యక్షుడు మందా కొండారెడ్డి ఆధ్వర్యంలో వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కేక్ కట్ చేసి స్వీట్లు పంచారు.

సర్పంచ్ శిఖామణి, ఎంపీటీసీ తిరుపతిరెడ్డి, నాయకులు అక్కాలు, రాగసముద్రం సర్పంచ్ రమణారెడ్డి, వైస్ సర్పంచ్ కాంతారావు పాల్గొన్నారు. మీర్జపేటలో సర్పంచ్ మీరయ్య ఆధ్వర్యంలో ఘనంగా వైఎస్సార్ జయంతి నిర్వహించారు. పార్టీ నాయకులు వెలుగొండారెడ్డి, దేవిరెడ్డి భాస్కర్‌రెడ్డి, శేషయ్య, పాల్గొన్నారు. తుమ్మలచెరువులో సర్పంచ్ షాజహాన్ రసూల్ ఆధ్వర్యంలో వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. తాడివారిపల్లిలో సర్పంచ్ జాన్‌రత్నం ఆధ్వర్యంలో వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి కేక్ కట్ చేసి స్వీట్స్ పంపిణీ చేశారు. పార్టీ నాయకులు జనార్దన్‌రెడ్డి, రత్తయ్య పాల్గొన్నారు. నాగేళ్లముడుపులో జేసీఎస్ కన్వీనర్ రామాంజనేయులరెడ్డి ఆధ్వర్యంలో వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి కేక్ కట్ చేసి స్వీట్లు పంచారు. సర్పంచ్ తిరుమల బాలసుబ్బమ్మ, వైస్ సర్పంచ్ సీహెచ్ వెంకటేశ్వర్లు వైస్ ఎంపీపీ కందుల సుజాత పాల్గొన్నారు.

దర్శి: దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి లేని లోటు తీరనిదని ఎమ్మెల్యే మద్దిశెట్టి వేణుగోపాల్ సోదరుడు మద్దిశెట్టి రవీంద్ర అన్నారు. వైఎస్సార్ జయంతిని పురస్కరించుకొని స్థానిక ఎమ్మెల్యే కార్యాలయంలో వైఎస్ రాజశేఖర్‌రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. గడియార స్తంభం సెంటర్‌లో మహానేత వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. భారీ కేక్ కట్ చేసి పంచిపెట్టారు. పేదలకు అన్నదానం చేశారు. గ్రీనరీ అండ్ బ్యూటిఫికేషన్ డైరెక్టర్ కుమ్మిత అంజిరెడ్డి, రెడ్డి సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు సానికొమ్ము తిరుపతిరెడ్డి, కౌన్సిలర్లు మేడం మోహన్‌రెడ్డి, వీసీరెడ్డి, ఎంపీపీ సుధా అచ్చయ్య, వైస్ ఎంపీపీలు సోము దుర్గారెడ్డి, కొరివి మునలయ్య, తాళ్లూరు జెడ్పీటీసీ మారం వెంకారెడ్డి, నాగార్జునరెడ్డి, సచివాలయాల మండల కన్వీనర్ బత్తినేని వెంకటేశ్వర్లు, పట్టణ కన్వీనర్ ఎదురుకోటిరెడ్డి, సొసైటీ అధ్యక్షుడు వేమిరెడ్డి చెన్నారెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

కురిచేడు: వైఎస్సార్ జయంతిని ఘనంగా నిర్వహించారు. స్థానిక బస్టాండ్ సెంటర్‌లో జెడ్పీటీసీ నుసుం వెంకట నాగిరెడ్డి వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పించారు. మండల మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ బెల్లం కోటేశ్వరమ్మ సారథ్యంలో జయంతి వేడుకలు నిర్వహించారు. పొకనాటి రెడ్ల బజారులో కురిచేడు మాజీ ఉపసర్పంచ్ గుంటక నానరరెడ్డి ఆధ్వర్యంలో, పేరంబొట్లపాలెంలో సారెడ్డి నాగిరెడ్డి, కానాల నాగిరెడ్డి ఆధ్వర్యంలో జయంతి నిర్వహించారు. ఎంపీటీసీ బుల్లం వెంకటనర్సయ్య, సర్పంచ్ కేసనపల్లి కృష్ణయ్య, జేసీఎస్ కన్వీనర్ మేరువ సుబ్బారెడ్డి, నాయకులు నారు శ్రీనివాసరెడ్డి, సిద్ది వెంకటరెడ్డి, ఊట్ల వెంకటేశ్వర్లు, దుగ్గు బంగారురెడ్డి, పత్తి సుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

దొనకొండ: మండలంలో వైఎస్సార్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. దొనకొండ ఏటీఎం కాంప్లెక్స్ సెంటర్, చందవరం బస్టాండ్ సెంటర్‌లో ఏర్పాటు చేసిన వైఎస్సార్ విగ్రహాలకు ఎంపీపీ బొరిగొర్ల ఉషామురళి ఆధ్వర్యంలో నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి పంపిణీ చేశారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు కొంగలేటి గ్రేస్‌రత్నకుమారి దేవానంద్, మండాల మంగమ్మ నాగయ్య, విప్పర్ల చిన్న వెంకటేశ్వర్లు, రాచగొర్ల మహేష్, యామిని బాలిరెడ్డి, నూనె వెంకటరెడ్డి, ఎంపీటీసీలు గుంటు అమ్మాజీ అజయ్, బందారు రాజు, తాల్లూరు లక్ష్మీ, జొన్నకూటి సుబ్బారెడ్డి, ముజాయిద్, చెన్నుబోయిన గురుమూర్తి తదితరులు పాల్గొన్నారు. చందవరంలో సర్పంచ్ వజ్రగిరి రాజీ ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేశారు. మండల కన్వీనర్ కాకర్ల క్రిష్ణారెడ్డి కుమారుడు కాకర్ల సతీష్‌రెడ్డి వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

తాళ్లూరు(ముండ్లమూరు): వైఎస్సార్ ఆశయాలను అందరం చిత్తశుద్ధితో కొనసాగిద్దామని ఎమ్మెల్యే మద్దిశెట్టి వేణుగోపాల్ సోదరుడు మద్దిశెట్టి రవీంద్ర అన్నారు. వైఎస్సార్ జయంతిని పురస్కరించుకొని తాళ్లూరు సెంటర్‌లోని వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పించారు. తాళ్లూరు మండల వ్యవసాయ కార్యాలయంలో వైఎస్సార్ జన్మదిన వేడుకలను ఏఓ బి.ప్రసాదరావు అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఎంపీపీ తాటికొండ శ్రీనివాసరావు, జెడ్పీటీసీ మారం వెంకటరెడ్డి, వైస్ ఎంపీపీలు ఎడమకంటి వెంకటేశ్వరరెడ్డి, మంచాల ప్రియాంక నాగార్జునరెడ్డి, కోఆప్షన్ సభ్యులు కరిముల్లా, సర్పంచ్‌ల సంఘం మండల అధ్యక్షులు మారం ఇంద్రసేనారెడ్డి, ఇతర నేతలు పాల్గొన్నారు.

తాళ్లూరు(ముండ్లమూరు): మండలంలోని గుంటిగంగమ్మ దేవస్థానం వద్ద తేజ ఆశ్రమంలో బూచేపల్లి యూత్ ఆధ్వర్యంలో మహానేత వైఎస్ రాజశేఖర్‌రెడ్డి జయంతిని నిర్వహించారు. వృద్ధులకు, అనాథలకు నిత్యావసర సరుకులు, దుప్పట్లు, పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ, వైఎస్సార్‌సీపీ రాష్ట్ర జాయింట్ సెక్రటరీ మధుసూదన్‌రెడ్డి, మోషే, మాజీ ఏఎంసీ డైరెక్టర్ గుజ్జుల యోగిరెడ్డి, వైఎస్సార్ సీపీ జిల్లా యూత్ ప్రధానకార్యదర్శి జక్కుల రామకృష్ణ, నాయకులు పాల్గొన్నారు. ముండ్లమూరు మండలంలోని పెద ఉల్లగల్లు, ముండ్లమూరు, మారెళ్ల, పసుపుగల్లు, ఉమామహేశ్వరపురం, పూరిమెట్ల, పులిపాడు, వేముల గ్రామాలలో మహానేత వైఎస్సార్ జయంతి సందర్భంగా వైఎస్సార్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ముండ్లమూరులో వలంటీర్లు ప్రత్యేకంగా వైఎస్సార్ జయంతి వేడుకలు నిర్వహించారు. పార్టీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి సుంకర బ్రహ్మారెడ్డి , ఉల్లగల్లు సర్పంచ్ జనమాల నాగేంద్రంపిచ్చయ్య, నాయకులు భిక్షాలురెడ్డి, తొప్పెట డేవిడ్, బోడపాటి లక్ష్మణ్, కార్యకర్తలు పాల్గొన్నారు.


పేరంబొట్లపాలెంలో వైఎస్సార్ చిత్రపటానికి క్షీరాభిషేకం


పెద్దదోర్నాలలో కేక్ కట్ చేస్తున్న నాయకులు


పెద్దారవీడు: గుండంచర్లలో కేక్ కట్ చేస్తున్న పార్టీ కన్వీనర్ కృష్ణారెడ్డి, ఎంపీపీ


త్రిపురాంతకం: వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న ఎంపీపీ, పార్టీ నాయకులు


మార్కాపురం: వైఎస్సార్‌కు నివాళులర్పిస్తున్న రాష్ట్ర కార్యదర్శి వెన్నా, జెడ్పీటీసీ ఇందిర


బేస్తవారిపేట: ఆర్బీకేలో కేక్ కట్ చేస్తున్న నాయకులు


తర్లుపాడులో..


పుల్లలచెరువు: కేక్ కట్ చేస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు


కొమరోలు: కేక్ కట్ చేస్తున్న కామూరి రమణారెడ్డి


దొనకొండలో కేక్ కట్ చేస్తున్న ఎంపీపీ ఉషామురళి


తాళ్లూరులో కేక్ కట్ చేస్తున్న నేతలు


పెద ఉల్లగల్లులో వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న వైఎస్సార్ అభిమానులు


పరుగు పందేన్ని ప్రారంభిస్తున్న ప్రవీణ్‌కుమార్‌రెడ్డి


కొనకనమిట్ల: మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే ఉడుముల


గిద్దలూరు: వైఎస్సార్‌కు పూలమాల వేస్తున్న నాయకులు


రాచర్ల: కేక్ కట్ చేస్తున్న ఎంపీపీ షేక్ ఖాశింబీ

క్లుప్తంగా...

ప్రమాదాల నియంత్రణకు చర్యలు

ప్రత్యేక నిబంధనావళిని విడుదల చేసిన డైరెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్

సాక్షి, అమరావతి: పరిశ్రమల్లో ప్రమాదాలు జరగకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక నిబంధనావళిని రూపొందించింది. లేబర్ ఫ్యాక్టరీస్ బాయిలర్స్ అండ్ ఇన్సూరెన్స్ మెడికల్ సర్వీసెస్ డిపార్ట్‌మెంట్ జీవో నంబర్ 10 విడుదల చేసింది. ఈ విషయాన్ని ఏపీ ఫ్యాక్టరీస్ డైరెక్టర్ చంద్రశేఖర్ వర్మ 'సాక్షి'కి తెలిపారు. ట్యాంకులు, భూగర్భ నిల్వలు వంటి నిర్బంధిత ప్రదేశాల్లోకి ప్రవేశించేటప్పుడు కచ్చితంగా తీసుకోవాల్సిన జాగ్రత్తలను పేర్కొన్నట్లు తెలిపారు. వీటిపై అన్ని పరిశ్రమలకు అవగాహన కల్పించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించినట్లు పేర్కొన్నారు.

ప్రీమియం తేదీ నుంచే బీమా వర్తిస్తుంది: హైకోర్టు

సాక్షి, అమరావతి: వాహనాలకు ప్రమాద బీమా ప్రీమియం సొమ్ము చెల్లించిన రోజు నుంచే బీమా వర్తిస్తుందని హైకోర్టు తేల్చి చెప్పింది. ప్రీమియం చెల్లించిన వెంటనే పాలసీ అమల్లోకి వస్తుందన్న ఉద్దేశంతో చెల్లింపుదారులు ఉంటారని హైకోర్టు గుర్తు చేసింది. పాలసీలో పేర్కొన్న తేదీ, సమయం నుంచి మాత్రమే బీమా వర్తిస్తుందన్న కారణంతో బీమా సంస్థ పరిహారం చెల్లింపు బాధ్యత నుంచి తప్పించుకోజాలదని స్పష్టం చేసింది. ప్రీమియం చెల్లించిన మరుసటి రోజు పాలసీ జారీ అయినందున ఆ రోజు నుంచి మాత్రమే ప్రమాద బీమా వర్తిస్తుందన్న యునైటెడ్ ఇండియా ఇన్సూరెన్స్ బీమా కంపెనీ తరఫు న్యాయవాది చేసిన వాదనను హైకోర్టు తోసిపుచ్చింది. ప్రీమియం అందుకున్న రోజు నుంచే పరిహారం చెల్లింపు బాధ్యత బీమా కంపెనీపై ఉంటుందని తెలిపింది. ఓ కారు ప్రమాదంలో గాయాల పాలైన ఓ మహిళకు రూ.30 వేల పరిహారం చెల్లించాలంటూ ట్రిబ్యునల్ ఇచ్చిన ఆదేశాలను హైకోర్టు సవరించింది. పరిహారాన్ని రూ.లక్షకు పెంచింది. ట్రిబ్యునల్ తీర్పును సవాల్ చేస్తూ.. అసలు ఆ మహిళకు పరిహారమే చెల్లించాల్సిన అవసరం లేదన్న బీమా కంపెనీ దాఖలు చేసిన అప్పీల్‌ను హైకోర్టు కొట్టేస్తూ న్యాయమూర్తి జస్టిస్ దుప్పల వెంకట రమణ తీర్పు వెలువరించారు. నెల్లూరుకు చెందిన గండవరపు రత్నమ్మ కారు ప్రమాదంలో గాయపడటంతో తనకు రూ.50 వేల పరిహారం కోరుతూ ట్రిబ్యునల్‌లో పిటిషన్ దాఖలు చేశారు. విచారణ జరిపిన ట్రిబ్యునల్ రత్నమ్మకు రూ.30 వేల పరిహారం ఇవ్వాలని 2004లో యునైటెడ్ ఇండియా ఇన్సూరెన్స్‌ని ఆదేశించింది. ఈ తీర్పును సవాల్ చేస్తూ బీమా కంపెనీ డివిజనల్ మేనేజర్ 2004లో హైకోర్టులో అప్పీల్ దాఖలు చేయగా పై విధంగా న్యాయమూర్తి తీర్పు చెప్పారు.

ఎన్డీయేలోకి టీడీపీని బీజేపీ పిలవలేదు

- అయినా ఆహ్వానించినట్లు ప్రచారం చేసుకుంటున్న చంద్రబాబు
- వైఎస్సార్‌సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సజ్జల ఎద్దేవా



సాక్షి, అమరావతి: ఎన్డీయేలో చేరాలని టీడీపీని బీజేపీ ఆహ్వానించకపోయినా పిలిచినట్లుగా ఆ పార్టీ అధ్యక్షుడు చంద్రబాబు సృష్టించి.. ఎల్లో మీడియా ద్వారా ప్రచారం చేసుకుంటున్నారని వైఎస్సార్‌సీపీ ప్రధాన కార్యదర్శి, ప్రభుత్వ సలహాదారు (ప్రజా వ్యవహారాలు) సజ్జల రామకృష్ణారెడ్డి ఎద్దేవా చేశారు. ఆయనకు, టీడీపీకి ప్రజల్లో విలువ లేకపోయినా ఉన్నట్లుగా చాటుకోవడానికే ఈ నాటకమాడుతున్నారన్నారు. తాడేపల్లిలోని వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయంలో శనివారం ఆయన మీడియాతో మాట్లాడారు. బీజేపీ పిలుస్తుందా..? టీడీపీ వెళ్తుందా..? అన్నది ఆ రెండు పార్టీలకు సంబంధించిన అంశమని చెప్పారు. అధికారం కోసం కలిసే ప్రయత్నం చేస్తే.. ఆ కూటమికి రంగు, రుచి, వాసన ఉండదన్నారు. రాష్ట్రంలో 2014 నుంచి 2019 మధ్య టీడీపీ అధికారంలో ఉన్నప్పుడు.. కేంద్రంలో ఎన్డీయే ప్రభుత్వంలో ఆ పార్టీ భాగస్వామిగా ఉన్నప్పటికీ.. రాష్ట్రానికి చంద్రబాబు ఏమీ సాధించలేకపోయారని విమర్శించారు. రాష్ట్రానికి హక్కుగా దక్కాల్సిన ప్రత్యేక హోదాను పోలవరం ప్రాజెక్టు కాంట్రాక్టు పనుల్లో కమీషన్లు కొట్టేయడానికి అప్పట్లో కేంద్రానికి తాకట్టు పెట్టారని చెప్పారు. సీఎం వైఎస్ జగన్ స్వతంత్రంగా వ్యవహరిస్తూనే.. కేంద్ర ప్రభుత్వంతో సంప్రదింపులు జరుపుతూ రాష్ట్ర ప్రయోజనాలను పరిరక్షిస్తున్నారని, రాష్ట్రానికి రావాల్సిన నిధులను వచ్చేలా చేస్తున్నారని చెప్పారు. 2018లో ఎన్డీయే కూటమిలో నుంచి బయటకొచ్చిన చంద్రబాబు.. ప్రధాని మోదీని తిట్టిన తిట్టు తిట్టకుండా తిట్టారన్నారు. ఇప్పుడు బీజేపీతో పొత్తు కోసం అదే ప్రధానిపై ప్రశంసల వర్షం కురిపిస్తున్నారని దెప్పి పొడిచారు. కాంగ్రెస్‌కు వ్యతిరేకంగా ఎన్టీఆర్ టీడీపీని స్థాపిస్తే, ఆయనకు వెన్నుపోటు పొడిచి పార్టీని కబ్జా చేసిన బాబు.. తెలంగాణలో 2018 ఎన్నికల్లో కాంగ్రెస్‌తో పొత్తు పెట్టుకున్న ఘనుడని ఎద్దేవా చేశారు.

సీఎం వైఎస్ జగన్ చెప్పిందే చేస్తారు..

'రాష్ట్రంలో 2014 ఎన్నికల్లో వ్యవసాయ రుణాలు, డ్వాక్రా రుణాలు మాఫీ చేస్తామని చంద్రబాబు హామీ ఇచ్చారు. రూ.లక్ష కోట్లకుపైగా ఉన్న వ్యవసాయ రుణాలను మాఫీ చేయడం సాధ్యం కాదని.. ఆచరణ సాధ్యం కాని హామీలు ఇచ్చి ప్రజలను మోసం చేయలేనని అప్పట్లో వైఎస్ జగన్ చెప్పారు. ఆ ఎన్నికల్లో ఒక్క శాతం ఓట్లతో అధికారంలోకి వచ్చిన చంద్రబాబు.. వ్యవసాయ, డ్వాక్రా రుణాలు మాఫీ చేయకుండా రైతులను, అక్కచెల్లెమ్మలను మోసం చేశారు. 2019 ఎన్నికల్లో ఇచ్చిన హామీల్లో 99 శాతం సీఎం వైఎస్ జగన్ అమలు చేశారు. ఆయన చెప్పిందే చేస్తారని ప్రజలు విశ్వసిస్తున్నారు. ప్రజలకు జ్ఞాపకశక్తి తక్కువని చంద్రబాబు భావిస్తారు. అందుకే 2014లో ఇచ్చిన హామీలను మళ్లీ ఇప్పుడు వల్లె వేస్తున్నారు. ప్రజలు తగినరీతిలో మళ్లీ బుద్ధిచెప్పడానికి సిద్ధంగా ఉన్నారు. అప్పట్లో వైఎస్సార్ విలువలతో కూడిన రాజకీయాలు చేస్తే.. ఇప్పుడు ఆ వారసత్వాన్ని సీఎం జగన్ కొనసాగిస్తున్నారు' అని సజ్జల తెలిపారు.

రాజకీయాన్ని కంపుగా మార్చింది బాబే

రాజకీయాలను బురదమయంగా మార్చింది చంద్రబాబేనని సజ్జల అన్నారు. 'లక్ష్మీపార్వతిని ఎన్టీఆర్ వివాహం చేసుకుంటే... ఆమెపై దుష్ప్రచారం చేసింది చంద్రబాబే. అలాంటి నీతిమాలిన బాబు తానులో ముక్క అయిన పవన్ మరింత దిగజారి వ్యవహరిస్తున్నారు. రాజకీయ ప్రత్యర్థుల వ్యక్తిత్వ హననం చేయడంలో చంద్రబాబు, పవన్ పోటీ పడుతున్నారు' అని విమర్శించారు.

ఏపీయే స్ఫూర్తి.. దేశవ్యాప్తంగా జనరిక్ పశు ఔషధ కేంద్రాలు

- జాతీయస్థాయిలో ఏర్పాటు చేస్తామని కేంద్రం ప్రకటన
- పశుపోషకులకు నాణ్యమైన బ్రాండెడ్ మందులను చౌకగా అందించడమే లక్ష్యం
- నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పనే ధ్యేయం
- దేశంలోనే తొలి జనరిక్ పశు ఔషధ కేంద్రం విజయవాడలో ఏర్పాటు

సాక్షి, అమరావతి: ఏపీ తరహాలోనే దేశవ్యాప్తంగా జనరిక్ పశు ఔషధ కేంద్రాలను ఏర్పాటుచేయనున్నట్లు కేంద్రం అధికారికంగా ప్రకటించింది. మూగజీవాల ఆరోగ్య పరిరక్షణకు పెద్దపీట వేస్తూ అమలు చేస్తున్న సంస్కరణల్లో భాగంగా ప్రభుత్వం ఇటీవలే వైఎస్సార్ పశు ఔషధ నేస్తం పథకానికి శ్రీకారం చుట్టింది. పశు పోషకులకు నాణ్యమైన బ్రాండెడ్ మందులను కారుచౌకగా అందించడం ద్వారా వారికి ఆర్థిక భారం తగ్గించడం, మరోవైపు నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించడం ఈ పథకం ఉద్దేశం. అన్ని ప్రాథమిక పశు వైద్యశాలలు, పాలిక్లినిక్స్, డిస్పెన్సరీ ప్రాంగణాల్లో ఈ వైఎస్సార్ జనరిక్ పశు ఔషధ కేంద్రాలను ఏర్పాటుచేయాలని సంకల్పించి జనరిక్ మందుల తయారీదారులతో పశుసంవర్థక శాఖ అవగాహనా ఒప్పందం చేసుకుంది.

విజయవాడలో తొలిసారిగా..

పైలెట్ ప్రాజెక్టుగా విజయవాడలోని పశుసంవర్థక శాఖ డైరెక్టర్ కార్యాలయ ప్రాంగణంలో దేశంలోనే తొలి జనరిక్ పశు ఔషధ కేంద్రాన్ని ఈ ఏడాది మార్చి 23న రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించింది. రూ.4.63 లక్షల అంచనా వ్యయంతో ఈ కేంద్రాలను ఏర్పాటుచేస్తుండగా, యూనిట్ కాస్ట్‌లో కేవలం 25 శాతాన్ని లబ్ధిదారులు భరిస్తే చాలు.. రాష్ట్ర ప్రభుత్వం 75% సబ్సిడీని భరిస్తోంది. వీటి ద్వారా నిర్వాహకులతో పాటు కనీసం ముగ్గురు నుంచి నలుగురికి ఉపాధి లభిస్తుంది. ఈ ఔట్‌లెట్లలో ప్రపంచ ఆరోగ్య సంస్థ ధ్రువీకరించిన 70కు పైగా జీఎంపీ క్వాలిటీ బ్రాండెడ్ మందులను అందుబాటులోకి తీసుకొచ్చింది. వీటి ధరలు బహిరంగ మార్కెట్ ధరల కంటే 35–85% తక్కువ. పైగా ఇక్కడ లభిస్తుండడంతో పశు పోషకులతో పాటు పెంపుడు జంతువులను పెంచుకునే వారి నుంచి అనూహ్య స్పందన లభిస్తోంది. ప్రతీరోజూ 300 మందికి పైగా వినియోగదారులు ఈ కేంద్రం సేవలను వినియోగించుకుంటుండగా, రోజుకు రూ.20 వేలకు పైగా అమ్మకాలు జరుగుతున్నాయి. పైలెట్ ప్రాజెక్టు విజయవంతం కావడంతో మలివిడతలో రాష్ట్రవ్యాప్తంగా మరికొన్ని కేంద్రాల ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వం సన్నాహాలు చేస్తోంది. దశల వారీగా రూ.14.17 కోట్లతో రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 300 ప్రాథమిక పశు వైద్యశాల (పీహెచ్‌సీ) ప్రాంగణాల్లో ఏర్పాటుచేయాలని లక్ష్యంగా నిర్దేశించుకుంది. ఇటీవల రాష్ట్రాల పశుసంవర్థక శాఖ మంత్రులతో జమ్మూకశ్మీర్‌లో నిర్వహించిన జాతీయ స్థాయి పశుసంవర్థక శాఖ వర్కుషాపులో రాష్ట్ర పశుసంవర్థక శాఖ మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు, డైరెక్టర్ డాక్టర్ రెడ్నం అమరేంద్రకుమార్‌లు ఏపీలో సీఎం జగన్ ఆలోచన మేరకు పశుపోషకులకు ఆర్థిక భారం తగ్గించేందుకు దేశంలోనే తొలిసారి జనరిక్ పశుఔషధ కేంద్రాలను ఏర్పాటుచేస్తున్నామని వివరించారు. రాష్ట్ర స్థాయిలో వీటిని విస్తరించేందుకు ఆర్థిక చేయూతనివ్వాలని కేంద్రానికి విజ్ఞప్తి చేశారు.



సీఎం జగన్ కృషికి కేంద్ర బృందం కితాబు

సదస్సులో పాల్గొన్న కేంద్ర పశుసంవర్థక శాఖ మంత్రి పురుషోత్తమ్ రూపాలాతో పాటు కేంద్ర అధికారుల బృందం రాష్ట్ర ప్రభుత్వ కృషిని, సీఎం జగన్ చొరవను ప్రత్యేకంగా అభినందించారు. ఇదే స్ఫూర్తితో దేశవ్యాప్తంగా ఏర్పాటుచేస్తే ఎలా ఉంటుందో పరిశీలించాలని అధికారులను కేంద్రమంత్రి ఆదేశించడమే కాక.. ప్రధాని దృష్టికి కూడా తీసుకెళ్లగా ఆయన కూడా అంగీకారం తెలిపారు. దీంతో కేంద్ర బృందం శుక్రవారం మరోసారి భేటీ అయింది. కేంద్రం ఆహ్వానంతో అమరేంద్రకుమార్ వైఎస్సార్ పశు ఔషధ నేస్తం పథకం లక్ష్యాలను వివరించారు. ఇదే తరహాలో దేశవ్యాప్తంగా ఏర్పాటుచేయాలని సమావేశంలో నిర్ణయం తీసుకున్నారు. దీంతో విధి విధానాల రూపకల్పనకు కేంద్రం కసరత్తు ప్రారంభించింది. రాష్ట్రంలో మలి విడతలో ఏర్పాటుచేయ తలపెట్టిన జనరిక్ పశు ఔషధ కేంద్రాలకు అవసరమైన ఆర్థిక చేయూతనిచ్చేందుకు అంగీకరించింది.

దేశానికే ఆదర్శంగా నిలిచాం..

ఆర్బీకేల ద్వారా గ్రామస్థాయిలో అందిస్తున్న పశు వైద్యసేవలతో పాటు అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానం, మెరుగైన మౌలిక వసతులతో నియోజకవర్గ స్థాయిలో ఏర్పాటుచేసిన వైఎస్సార్ సంచార పశు ఆరోగ్య సేవా రథాలు దేశానికే ఆదర్శంగా నిలిచాయి. పంజాబ్ సహా పలు రాష్ట్రాలు ఏపీ మోడల్‌లోనే వీటిని అందుబాటులోకి తీసుకొచ్చేందుకు సన్నాహాలు చేస్తున్నాయి. వైఎస్సార్ జనరిక్ పశు ఔషధ కేంద్రాల మోడల్‌లోనే దేశవ్యాప్తంగా కేంద్రం తీసుకువస్తుంది.

– డాక్టర్ రెడ్నం అమరేంద్రకుమార్, డైరెక్టర్, పశు సంవర్థక శాఖ

జగనన్న సురక్ష.. పర్యావరణానికీ రక్ష

- జగనన్న సురక్ష కార్యక్రమంలో మొక్కలు నాటేందుకు ప్రత్యేక చర్యలు
- ఏలూరు జిల్లాలో శ్రీకారం చుట్టిన కలెక్టర్



జగనన్న సురక్ష కార్యక్రమంలో భాగంగా బుట్టాయగూడెంలో మొక్కలు నాటుతున్న దృశ్యం

సాక్షి ప్రతినిధి, ఏలూరు: ప్రజలు ఎదుర్కొంటున్న 11 రకాల ప్రధాన సమస్యల్ని పరిష్కరించే లక్ష్యంతో శ్రీకారం చుట్టిన జగనన్న సురక్ష కార్యక్రమం ఏలూరు జిల్లాలో పర్యావరణ పరిరక్షణకు సైతం వేదికవుతోంది. జిల్లాలోని అన్ని సచివాలయాల పరిధిలో సభలు నిర్వహించి 11 రకాల ప్రధాన సమస్యలను అక్కడే పరిష్కరిస్తున్నారు. సభలు అయ్యాక ప్రతిచోటా మొక్కలు నాటే కార్యక్రమానికి ఏలూరు కలెక్టర్ ప్రసన్న వెంకటేశ్ శ్రీకారం చుట్టారు. అలా నాటిన మొక్కల్ని పరిరక్షించేందుకు వీలుగా గ్రీన్ వలంటీర్ వ్యవస్థకు శ్రీకారం చుట్టారు.

ఇప్పటికే నాటిన మొక్కలు 17,100

ఏలూరు జిల్లాలో ఈ నెల 1 నుంచి జగనన్న సురక్ష సభలు కొనసాగుతున్నాయి. ఈ జిల్లాలో 610 సచివాలయాలున్నాయి. ఇప్పటివరకు 171 సచివాలయాల పరిధిలో సురక్ష సభలు నిర్వహించి.. 11 రకాల ప్రధాన సేవలకు సంబంధించిన వేలాది అర్జీలను పరిష్కరించారు. 171 సచివాలయాల పరిధిలో ఇప్పటివరకు 17,100 మొక్కల్ని నాటారు. గ్రామాల్లోని ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలల్లో పండ్ల మొక్కలు నాటుతుండగా.. రహదారుల వెంబడి, ప్రభుత్వ కార్యాలయాల్లో నీడనిచ్చే మొక్కలు నాటుతున్నారు. ప్రతి సచివాలయ భవనం, ఆర్బీకే, స్కూల్, కాలేజ్, ఇతర ప్రభుత్వ కార్యాలయాల ప్రాంగణాలన్నింటిలో ప్లాంటేషన్ జరిగేలా చర్యలు తీసుకున్నారు. సురక్ష కార్యక్రమంతో పాటు మొక్కలు నాటే కార్యక్రమాన్ని తప్పనిసరి చేశారు.

లక్ష మొక్కల లక్ష్యంతో..

నెలాఖరుకి 610 సచివాలయాల పరిధిలో లక్ష మొక్కలు నాటాలని లక్ష్యంగా నిర్దేశించారు. 610 సచివాలయాల పరిధిలో 9,036 మంది వలంటీర్లు విధులు నిర్వర్తిస్తున్నారు. వీరిలో 610 మందిని గ్రీన్ వలంటీర్లుగా ఎంపిక చేశారు. నాటిన మొక్కల నిర్వహణ బాధ్యతను గ్రీన్ వలంటీర్, పంచాయతీ కార్యదర్శికి అప్పగించారు. మొక్కల రక్షణకు ట్రీగార్డ్‌లను కూడా ఏర్పాటు చేస్తున్నారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నుంచి గ్రీన్ వలంటీర్లకు తగిన పారితోషికం ఇవ్వనున్నారు.

సురక్షతో పాటు మొక్కలు నాటే కార్యక్రమం

ఏలూరు జిల్లాలో సురక్ష సభల నిర్వహణతోపాటు ప్రతి సచివాలయం పరిధిలో వంద మొక్కలు నాటేలా ప్రత్యేక ప్రణాళిక రూపొందించాం. గ్రీన్ వలంటీర్లు సచివాలయ విధులతోపాటు మొక్కల సంరక్షణకు కృషి చేస్తారు. ఎన్ఆర్ఈజీఎస్ నిధుల నుంచి నాటిన మొక్కల నిర్వహణకు వెచ్చిస్తాం.

– ప్రసన్న వెంకటేశ్, జిల్లా కలెక్టర్, ఏలూరు జిల్లా

ఆర్టీఏ చెక్ పోస్టులపై ఏసీబీ దాడులు

సాక్షి, అమరావతి: రాష్ట్రంలోని ఆర్టీఏ చెక్ పోస్టులపై శనివారం ఏసీబీ అధికారులు ఆకస్మిక దాడులు చేపట్టారు. ఇచ్ఛాపురం (శ్రీకాకుళం జిల్లా) చెక్‌పోస్ట్ వద్ద జరిపిన సోదాల్లో మోటార్ వెహికల్ ఇన్స్‌పెక్టర్, ఇద్దరు అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్‌పెక్టర్లతో పాటు సిబ్బంది నుంచి ప్రభుత్వానికి చెందిన రూ.5 లక్షలతోపాటు అనధికారికంగా వసూలైన రూ.2.21 లక్షలను, తెలంగాణ సరిహద్దులోని జీలుగుమిల్లి (ఏలూరు జిల్లా) చెక్‌పోస్ట్ వద్ద అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్‌పెక్టర్, ఇద్దరు హోంగార్డ్స్ నుంచి ప్రభుత్వానికి చెందిన రూ.1.05 లక్షలు, ఇద్దరు ప్రైవేట్ వ్యక్తుల నుంచి రూ. 1.23 లక్షలతోపాటు మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ వద్ద రూ.30 వేలను స్వాధీనం చేసుకున్నారు. గన్నవరం (విజయవాడ) వద్ద అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్‌పెక్టర్, ఇద్దరు హోంగార్డులు, ఇద్దరు వ్యక్తుల నుంచి రూ.19వేలు స్వాధీనం చేసుకున్నారు.

స్థానిక వార్తలు

క్లుప్తంగా

పారదర్శకంగా జగనన్న సురక్ష పథకం

కొనకనమిట్ల: ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం పారదర్శకంగా జగనన్న సురక్ష పథకం అమలు చేస్తోందని తహసీల్దార్ ప్రసాద్, ఎంపీడీఓ శ్రీనివాసమూర్తి అన్నారు. శనివారం మండలంలోని గార్లదిన్నె, వాగుమడుగు గ్రామాల్లో వలంటీర్లు, సచివాలయ ఉద్యోగులతో ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వలంటీర్లు సచివాలయ ఉద్యోగులతో కలిసి ఇంటింటికి తిరిగి పథకాల అమలు గురించి ప్రజలకు వివరించాలన్నారు. వారు తెలిపే సమస్యలు గుర్తించి పరిష్కరించదగినవి అయితే అధికారుల దృష్టికి తీసుకొచ్చి సమస్యలు పరిష్కరించేందుకు సత్వరమే అధికారులు చర్యలు తీసుకుంటారని పేర్కొన్నారు. వలంటీర్లు చేపట్టిన జగనన్న సురక్ష పథకం సర్వే తీరును వారు పరిశీలించారు.

బాప్టిస్టు సంఘాలను అభివృద్ధి చేయాలి

మార్కాపురం: మార్కాపురం ప్రాంతంలో తెలుగు బాప్టిస్టు సంఘాలను అభివృద్ధి చేయాలని తెలుగు బాప్టిస్టు ఫీల్డ్ ప్రెసిడెంట్ ఎం.సజీవరాజు అన్నారు. శనివారం గవర్నమెంట్ ఫీల్డ్ బాడీ సమావేశం ఎస్‌బీబీ చర్చిలో జరిగింది. ఆయన మాట్లాడుతూ బాప్టిస్టు ఆస్తుల రక్షణకు చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని, త్వరలో సంఘ పెద్దలతో కలిసి ముఖ్యమంత్రిని కలుద్దామన్నారు. రెవరెండ్ జాన్ వెంకటయ్య, వై.నాగరాజు, కరస్పాండెంట్ ఎలిలిన్, చర్చి ప్రెసిడెంట్ లాజరస్, ఏలియా, వైస్ ప్రెసిడెంట్ ఆనందరావు, దైవ జనులు పాల్గొన్నారు.

బోరు ప్రారంభం



బోరు ప్రారంభిస్తున్న చైర్మన్ వెంకట సుబ్బయ్య

గిద్దలూరు రూరల్: నగర పంచాయతీ పరిధి అగ్నిమాపక శాఖ కార్యాలయం ఆవరణలో స్థానిక ఎమ్మెల్యే అన్నా రాంబాబు ప్రోత్సాహంతో చైర్మన్ పాముల వెంకట సుబ్బయ్య ఆధ్వర్యంలో శనివారం బోరు ప్రారంభించారు. ఈ సందర్భంగా నీటి ఎద్దడిని నివారించేందుకు నూతనంగా బోరు ఏర్పాటు చేస్తున్నట్లు పేర్కొన్నారు. కమిషనర్ వై.రామకృష్ణయ్య, వైస్ చైర్మన్ ఆర్‌డీ రామకృష్ణ, కౌన్సిలర్లు, అగ్నిమాపక శాఖ అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికే గడప గడపకు

- గిద్దలూరు ఎమ్మెల్యే అన్నా రాంబాబు



కంభంలో సంక్షేమ పథకాల కరపత్రాలు అందిస్తున్న ఎమ్మెల్యే అన్నా వెంకట రాంబాబు

కంభం: ప్రజా సమస్యల పరిష్కారానికే గడప గడపకు మన ప్రభుత్వం ఓ మంచి వేదికని గిద్దలూరు ఎమ్మెల్యే అన్నా వెంకట రాంబాబు అన్నారు. శనివారం కంభం–2 సచివాలయంలో పరిధిలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. తొలుత స్థానిక అమ్మవారి శాలలో ఆయన ప్రత్యేక పూజలు చేశారు. ఆర్యవైశ్యప్రముఖుల ఎమ్మెల్యేకు పూర్ణకుంభంతో స్వాగతం పలికి ఘనంగా సన్మానించారు. సచివాలయం పరిధిలోని ప్రతి గడపకు వెళ్లి వారికి అందుతున్న సంక్షేమ పథకాలు ఆరా తీశారు. రాష్ట్రంలో అర్హులకు సంక్షేమ పథకాలందుతున్నాయన్నారు. ఇంకా సంక్షేమ పథకాలు అందని వారి కోసం జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా గుర్తించి వారికి సంక్షేమ ఫలాలు అందించనున్నట్లు పేర్కొన్నారు. గ్రామ వలంటీర్లు తమ పరిధిలోని ప్రజల సమస్యలు తెలుసుకొని వాటిని పరిష్కరించేలా చూడాలన్నారు. ఎంపీపీ చేగిరెడ్డి తులశమ్మ, జెడ్పీటీసీ సభ్యురాలు కొత్తపల్లి జ్యోతి, సర్పంచ్ పల్నాటి బోడయ్య, ఉప సర్పంచ్ సయ్యద్ ఖాసీం, కందులాపురం సర్పంచ్ బత్తుల తిరుపాలమ్మ (రజని), హజరత్‌గూడెం సర్పంచ్ మహబూబ్ పీరా, ఏఎంసీ మాజీ చైర్మన్ నెమలిదిన్నె చెన్నారెడ్డి, జెడ్పీటీసీ మాజీ సభ్యుడు సయ్యద్ జాకీర్ హుస్సేన్, మండల కన్వీనర్ గొంగటి చెన్నారెడ్డి, జేసీఎస్ కన్వీనర్ డిష్ మున్నా, సబ్బసాని సాంబశివారెడ్డి, ఎంపీటీసీలు రఫీ, ఆనంద్, రామ్మూర్తి, సయ్యద్ సలీం, ఎంపీడీఓ సయ్యద్ మస్తాన్ వలి, కార్యదర్శి బ్రహ్మయ్య, ఆర్య వైశ్య సంఘ జిల్లా అధ్యక్షుడు రావూరి జనార్ధన్, గోళ్ల సుబ్బరత్నం పాల్గొన్నారు.

వైభవంగా చెన్నకేశవునికి శాంతి కల్యాణం



స్వామివారి కల్యాణోత్సవం నిర్వహిస్తున్న అర్చకులు

మార్కాపురం టౌన్: శ్రీదేవి, భూదేవి సమేత శ్రీలక్ష్మి చెన్నకేశవ స్వామి శాంతి కల్యాణం అర్చకులు శనివారం వైభవంగా నిర్వహించారు. ఉదయం స్వామి వారి మూలవిరాట్‌కు అర్చకులు, అర్చక బృందం ఆధ్వర్యంలో అభిషేకాలు, విష్ణు సహస్రనామ పారాయణం, అర్చన, అష్టోత్తర పూజలు చేశారు. రాజ్యలక్ష్మి అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఉదయం 11 గంటలకు ఆలయ మధ్య రంగ మండపంలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన వేదికపై ప్రత్యేక పూల అలకరణలో ఉభయ దేవేరులతో చెన్నకేశవ స్వామి వారి ఉత్సవ విగ్రహాలు ప్రతిష్ఠించారు. వేద మంత్రాల మధ్య చెన్నకేశవ స్వామివారి కళ్యాణం వైభవంగా జరిపించారు. చెన్నకేశవుని శాంతి కల్యాణానికి ఉభయ దాతలు కల్యాణ ఉత్సవంలో పాల్గొన్నారు. స్వామి వారి కల్యాణాన్ని భక్తుల మధ్య వైభవంగా నిర్వహించారు. కల్యాణం అనంతరం భక్తులకు అన్నదానం చేశారు. ఆలయ ఈవో జి.శ్రీనివాస రెడ్డి, చైర్మన్ పి.కేశవరావు, ధర్మకర్తలు, గౌరవాధ్యక్షుడు రామడుగు కోటేశ్వరరావు, కోశాధికారి పెరుమాళ్ల కోటేశ్వరరావు, కార్యదర్శి రామడుగు వెంకట సుబ్బారావు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి గాయాలు



క్షతగాత్రుడిని పరామర్శిస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు

పెద్దారవీడు: మోటార్ సైకిల్‌పై వెళ్తున్న ఇద్దరిని ఎదురుగా వస్తున్న పాల ఆటో ఢీకొట్టడంతో వారు గాయపడ్డారు. ఈ సంఘటన మండల కేంద్రం పెద్దారవీడు సమీపంలో జగనన్న కాలనీ వద్ద శనివారం జరిగింది. స్థానికుల కథనం ప్రకారం.. ఐడీవ్రడు గ్రామానికి చెందిన కంచర్ల కేశయ్య, బి.చెర్లోపల్లి గ్రామానికి చెందిన ముడమంచు రాజారావులు గుండంచర్లలో దివంగత నేత డాక్టర్ వైఎస్సార్ జయంతికి ద్విచక్ర వాహనంపై వెళ్తున్నారు. పుచ్చకాయలపల్లి నుంచి పాల ఆటో పెద్దారవీడు గ్రామం వైపు వస్తోంది. జగనన్న కాలనీ వద్ద మూలమలుపుకు రాగానే పాల ఆటో ఢీకొట్టడంతో డ్రైవింగ్ చేస్తున్న రాజారావుకు కాలు విరిగింది. కేశయ్యకు తలకు గాయాలయ్యాయి. 108లో క్షతగాత్రులను మార్కాపురంలోని ఓ ప్రైవేట్ వైద్యశాలకు తరలించారు. విషయం తెలుసుకున్న వైఎస్సార్ సీపీ మండల పార్టీ కన్వీనర్ పాలిరెడ్డి కృష్ణారెడ్డి, ఎంపీపీ బెజవాడ పెద్దగురవయ్య, నాయకులు గాయాలైన రాజారావు, కేశయ్యలను పరామర్శించారు.

కాంక్రీట్ పనుల పరిశీలన

తాళ్లూరు (ముండ్లమూరు): మండలంలోని మాధవవరంలో శనివారం సైడు కాలువల కాంక్రీట్ పనులను ఎంపీపీ తాటికొండ శ్రీనివాసరావు పరిశీలించారు. ప్రధాన రహదారి వెంబడి చాలా కాలంగా డ్రైనేజీ లేక గ్రామస్తులు అవస్థలు పడుతుండటంతో ఎమ్మెల్యే డాక్టర్ మద్దిశెట్టి వేణుగోపాల్ సహకారంతో పనులు వేగవంతం చేస్తున్నామని ఎంపీపీ తాటికొండ శ్రీనివాసరావు చెప్పారు. సర్పంచ్ తాటికొండ రేణుక, నాయకులు యలమందారెడ్డి, గంగమ్మతల్లి దేవస్థానం చైర్మన్ కటకంశెట్టి శ్రీనివాసరావు, ఉప సర్పంచ్ నుసుం రాజా, గ్రామానికి చెందిన నాయకులు పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమమే జగన్ లక్ష్యం



వివిధ పథకాల లబ్ధిదారులతో ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డి

- ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డి

మార్కాపురం: ప్రజా సమస్యల పరిష్కారానికే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం అమలు చేస్తున్నారని, ప్రతి ఒక్కరి సమస్యలను శ్రద్ధగా విని పరిష్కార మార్గం చూపుతూ ముందుకు వెళ్తున్నామని ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డి అన్నారు. శనివారం మార్కాపురం మండలం భూపతిపల్లి సచివాలయం పరిధిలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. గ్రామంలోని ప్రతి ఇంటికి వెళ్లి అందరినీ ఆప్యాయంగా పలకరించి వారి సమస్యలు తెలుసుకుని వెంటనే పరిష్కరించేలా చర్యలు తీసుకున్నారు. నెల రోజుల పాటు జరిగే జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ప్రజలు ఉపయోగించుకొని అవసరమైన సర్టిఫికెట్లు పొందాలని ఎమ్మెల్యే కేపీ సూచించారు. మార్కెట్ యార్డు చైర్మన్ గొలమారి శ్రీనివాసరెడ్డి, సర్పంచ్ కె.కోటేశ్వరి, ఎంపీటీసీ లక్ష్మీదేవి, కో ఆప్షన్ సభ్యుడు షేక్ మహ్మద్ రఫీ, మార్కెట్ యార్డు డైరెక్టర్ భవనం రమ, సచివాలయ కన్వీనర్ భవనం వెంకట్రామిరెడ్డి, విద్యాకమిటీ చైర్మన్ ఉమా మహేశ్వరరావు, మాజీ సర్పంచ్ ఈశ్వరయ్య, గ్రామ కమిటీ అధ్యక్షుడు ఈశ్వరరెడ్డి, మాజీ సర్పంచ్ కోలగట్ల శివారెడ్డి, యల్లకర రంగయ్య పాల్గొన్నారు.

రైతులకు పగలు నాణ్యమైన విద్యుత్ అందించాలి

- ఆ శాఖ ఎస్ఈ సత్యనారాయణ

కంభం: రైతులకు పగటి పూట నాణ్యమైన 9 గంటల ఉచిత విద్యుత్ అందించాలని విద్యుత్ శాఖ ఎస్ఈ కేవీజీ సత్యనారాయణ అన్నారు. గిద్దలూరు నియోజకవర్గంలోని ఆరు మండలాల ఏఈలతో శనివారం కంభంలో ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షాలు, ఇతర సమస్యలతో దెబ్బతిన్న ట్రాన్స్‌ఫార్మర్‌లను గుర్తించి వాటికి త్వరితగతిన మరమ్మతులు చేయించాలని, అవసరమైన చోట కొత్త వాటిని ఏర్పాటు చేయాలన్నారు. రైతులు ట్రాన్స్‌ఫార్మర్‌ల కోసం దరఖాస్తు చేసుకుంటే డీడీలు చెల్లించిన నెల రోజుల్లో వారికి కొత్త కనెక్షన్లు ఇవ్వాలన్నారు. సుమారు రూ.3 కోట్ల విద్యుత్ బకాయిలున్నాయని, రూ.20 వేలలోపు ఉన్న బకాయిలకు ఏఈలు, రూ.20–50 వేల వరకు ఉన్న బకాయిలు ఏడీలు బాధ్యత తీసుకొని వసూలు చేయాలన్నారు. జగనన్న కాలనీల్లో విద్యుద్దీకరణ పనులు 95 శాతం జరిగాయని, ఇంకా వెయ్యి సర్వీసులు ఇవ్వాల్సి ఉందన్నారు. విద్యుత్ చౌర్యం నేరమని, ప్రతి ఒక్కరూ మీటర్ వేయించి వినియోగించుకోవాలన్నారు. ప్రతి మీటరుకు సీలు తప్పనిసరిగా వేయాలని సూచించారు. ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులు ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ వాటిని పరిష్కరించాలన్నారు. నియోజకవర్గంలోని కంభ, బేస్తవారిపేట, రాచర్ల, కొమరోలు మండలాల్లో ఒక్కొక్కటి చొప్పున నూతన సబ్ స్టేషన్‌లు మంజూరయ్యాయని ఎస్ఈ సత్యనారాయణ తెలిపారు. ఏడీ బాల అంకయ్య, ఆరు మండలాల ఏఈలు నర్సయ్య, సన్యాసిరావు, శ్రీనివాసులు, నారాయణరెడ్డి, బాలగురవయ్య, వెంకటేశ్వర్లు, రమేష్‌బాబు పాల్గొన్నారు.

నిబంధనలు పాటించి ప్రమాదాలు నివారిద్దాం..

ముండ్లమూరు: వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు పాటించి ప్రమాదాల నివారణకు సహకరించాలని ఎస్సై ఏ వెంకటకృష్ణయ్య అన్నారు. మండలంలోని పెద ఉల్లగల్లు అడ్డరోడ్ వద్ద శనివారం వో యాక్సిడెంట్ సందర్భంగా వాహనదారులకు కౌన్సెలింగ్ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి వాహనదారుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించి, డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలన్నారు. కారు నడిపే వారు సీటు బెల్టు ధరించి వాహనం నడపాలన్నారు. అతి వేగమే ఎక్కువ ప్రమాదాలకు కారణమవుతున్నందున వాహనదారులు గమనించి వేగం తగ్గించాలన్నారు. ప్రమాదాలకు కారణమవుతున్న ప్రాంతాలను గుర్తించి రోడ్ సేఫ్టీకి సంబంధించిన ఫ్లెక్సీలు ఏర్పాటు చేస్తామన్నారు. మద్యం తాగి వాహనం నడిపితే జైలుకు పంపిస్తామని హెచ్చరించారు. ఆయన వెంట సిబ్బంది వెంకటేశ్వరరావు, మరియబాబు, పున్నారావు, ప్రేమానిధి ఉన్నారు.